## క్లుప్తంగా

### 8న వ్యవసాయ కార్మిక సంఘం సర్వ సభ్య సమావేశం

శ్రీకాళహస్తి: ఈ నెల 8న గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి మించల శివకుమార్ ఆదివారం తెలిపారు. నియోజకవర్గంలోని వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### మృతదేహం అప్పగింత

ఏర్పేడు: స్థానిక ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆదివారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏర్పేడు సీఐ జయచంద్ర తెలిపారు. రేణిగుంట మండలం, అత్తూరు పంచాయతీ మొలగమూడి ఎస్సీ కాలనీకి చెందిన మొలగమూడి ప్రవీణ్(35)ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాన్ని మండలంలోని రావిళ్లవారికండ్రిగ ఎరికలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఓ మామిడి తోటలో వేయడం విదితమే. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తిరుమలకు 3,191 ట్రిప్పులు

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం తెల్లవారిజాము నుంచి అర్ధరాత్రి రాత్రి 12 గంటల వరకు తిరుపతి నుంచి తిరుమలకు 3191 ట్రిప్పులు ఆర్టీసీ సర్వీసులను తిప్పినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి చెంగల్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 91,918 మంది ప్రయాణికులులో ఈ సర్వీసులు ప్రయాణించారని, ప్రధానంగా గరుడోత్సవంతోపాటు పెరటాశి శనివారం పెద్ద ఎత్తున ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### ఘనంగా అఖిల భారత తపాలా ఉద్యోగుల ద్వైవార్షిక మహాసభలు



మాట్లాడుతున్న ఉద్యోగ నేత శ్రీధర్

తిరుపతి(అలిపిరి): తిరుపతి డివిజన్ అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్-సి, పోస్ట్‌మ్యాన్-ఎంటీఎస్, ఏఐపీఈయూ యంయంఎస్ ద్వైవార్షిక మహాసభలు తిరుపతి ఆఫీసర్స్ క్లబ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శేషాద్రి, వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ బాబు, సిహెచ్. విద్యాసాగర్ కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను వివరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్-సీ సంఘానికి డివిజనల్ ప్రెసిడెంట్‌గా శేషాద్రి, డివిజనల్ కార్యదర్శిగా మధుబాబు, డివిజనల్ ట్రెజరర్‌గా ఏమంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోస్ట్‌మ్యాన్ - ఎంటీఎస్ సంఘానికి డివిజనల్ అధ్యక్షులుగా రమేష్ బాబు, కార్యదర్శిగా మదన్ మోహన్ రెడ్డి, ట్రెజరర్‌గా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమానికి జిల్లా తపాలా సూపరింటెండెంట్ నరసప్ప, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల రోగం..
# ఏరియా ఆస్పత్రికి శాపం



ఆస్పత్రి ఆవరణలో పందుల సంచారం



ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తీర్చిదిద్ది బెడ్ల సంఖ్య పెంచడంతో పాటు అవసరమైనవన్నీ సమకూర్చింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీస సౌకర్యాలు కరువై రోగులు, సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. మెరుగైన వైద్యసేవలకు బదులు రెఫర్ చేయడం పరిపాటిగా మారింది.

- పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- వేధిస్తున్న మందుల కొరత
- నైట్ షిఫ్ట్ ఉద్యోగినులకు తప్పని ఇబ్బందులు
- కరువైన రక్షణ
- ఆస్పత్రి మార్గంలో ఆకతాయిల బెడద
- వెలగని వీధిదీపాలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి సత్యవేడు నియోజకవర్గంలోని బీఎన్‌కండ్రిగ, వెంకటగిరి నియోజకవర్గంలోని నాయుడుపేట నుంచి కూడా నిరుపేదలు వైద్యం కోసం వస్తుంటారు. అయితే ఆస్పత్రిలో కావాల్సిన సౌకర్యాలు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ.12కోట్లతో ఆస్పత్రిలో వంద నుంచి 150 బెడ్లకు పెంచి కావాల్సిన పరికరాలను సమకూర్చింది. కార్పొరేట్‌స్థాయిలో తమ ప్రభుత్వం వైద్యసేవలు అందిస్తుందని ఆర్భాటంగా ప్రకటించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం శాపంగా మారింది. రెండు నెలల్లోనే దాదాపు 90మంది గర్భవతులను రెఫర్ చేశారంటే ఆస్పత్రిలో వైద్యసేవలు ఏపాటివో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే రోగులే వారి ఇష్టపకారమే వెళ్లిపోతున్నారని చెప్పడం రివాజుగా మారింది. గత ప్రభుత్వంలో బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయడానికి అన్ని పరికరాలను అందుబాటులోకి తెచ్చినా మూడు నెలలుగా దాని గురించి పట్టించుకోవడం లేదు. రక్తనిల్వలు లేకపోవడంతోనే ఎక్కువ మందిని రెఫర్ చేయాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారు.



పనిచేయని జనరేటర్

#### రక్షణ కరువు

ఈ ఆస్పత్రి వద్ద రాత్రయితే ఆందోళన చెందుతున్నారు. మూత వేసి ఉంది. ఇంత పెద్ద అయినా కేటాయించాలని రాత్రిపూట నైట్ డ్యూటీకి వచ్చే మహిళా రోగులు ఆస్పత్రి నుంచి భయపడుతున్నారు. ఈ మార్గం కూర్చుని మద్యం సేవిస్తున్నారు. స్పత్రి వద్ద గస్తీ చేయాలని పలు



ఖాళీగా ఉన్న సెక్యూరిటీ గది

రక్షణ కరువవుతోందని మహిళలు సెక్యూరిటీ గార్డు గది ఎప్పుడూ ఆస్పత్రికి ఒక హోం గార్డును ఎన్నోసార్లు కోరినా అతీగతీ లేదు. ఉద్యోగినులు, వైద్య సిబ్బంది, చి బస్టాండు వరకు వెళ్లాలంటే లో ఆకతాయిలు రోడ్డుపైనే పోలీసులు రాత్రిపూట ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

#### పనిచేయని జనరేటర్

గత ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరేటర్‌కు మూడు నెలలుగా వైరింగ్ చేయకపోవడంతో అది పనిచేయని స్థితిలో ఉంది. దీంతో కరెంటు పోతే ఆపరేషన్ థియేటర్‌లో కరెంటు లేక ఆపరేషన్లను వాయిదా వేసే పరిస్థితి కలుగుతోంది. అంతే కాకుండా కరెంటు పోతే ఎదురుగా ఉన్న సబ్‌స్టేషన్‌కు ఆస్పత్రి సిబ్బంది పరుగులు తీసి కరెంటు మహాప్రభో అని దేబిరించాల్సి వస్తోంది.

#### తాగునీటి సమస్య

ప్రభుత్వాస్పత్రిలో శుద్ధజలం అందుబాటులో లేకపోవడంతో మూడు నెలలుగా ట్యాంకు నుంచి సరాసరి నేరుగా వచ్చే నీటిని రోగులు, వారి బంధువులు వినియోగించుకోవాల్సి వస్తోంది. వాటర్ క్యాన్లు ఏర్పాటు చేసినా సరిపడే స్థాయిలో లేవని రోగులు ఫిర్యాదు చేస్తున్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మల్లాడి డ్రగ్స్ సౌజన్యంతో త్వరితగతిన వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


#### వేధిస్తున్న వైద్య పరికరాలు, మందుల కొరత

మూడు నెలలుగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో మందులు రాకపోవడంతో తీవ్రమైన మందుల కొరత వేధిస్తోంది. అత్యవసర మందులను కొనుగోలు చేసి వాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఐవీ, కేన్యులాకు, ఇంజెక్షన్లు, టాబ్లెట్లు, గ్లౌజులు, మాస్కులు, ఆపరేషన్ థియేటర్‌లో వాడే పరికరాలు, డెంగీ, హెచ్ఐవీ కిట్ల కొరత ఇబ్బంది కలిగిస్తోంది.

#### వెలగని దీపాలు

ప్రభుత్వాస్పత్రిలో దీపాలు వెలగపోవడంతో రాత్రి బయటకు రావాలంటే చిమ్మచీకట్లు అలుముకుంటున్నారు. 15లైట్లు వెలగడం లేదు. ఇక ఆస్పత్రి ఆవరణలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి.








### నేటి నుంచి తపాలా వారోత్సవాలు

తిరుపతి(అలిపిరి): భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు తపాలా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ బి.నరసప్ప తెలిపారు. వారోత్సవాలలో భాగంగా 7వ తేదీన పోస్టల్ మెయిల్ సర్వీసును ఉపయోగించుకునే వారిని సత్కరిస్తామని, 8న పాఠశాల విద్యార్థులకు స్టాంపుల సేకరణపై అవగాహన కార్యక్రమం, క్విజ్ పోటీలు ఉంటాయన్నారు. 9న ప్రపంచ తపాలా దినోత్సవంలో భాగంగా మారథాన్ నడక, మొక్కలు నాటే కార్యక్రమాలు జిల్లా మొత్తం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 10న అంత్యోదయ దివస్, ఆధార్ నమోదు, సవరణ, 11న తపాలా చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, మేళాలు ప్రతి పోస్టాఫీసులో నిర్వహిస్తామన్నారు.

### మాటల కంటే రాతలే గొప్పవి

తిరుపతి సిటీ: ప్రసిద్ధ రచయిత ఆర్‌సి కృష్ణస్వామి రాజు రచించిన జక్కదొన కథా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఎస్వీయూ సెనేట్ హాల్‌లో నిర్వహించారు. ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కేఎస్ శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కృష్ణస్వామి రాజు తాను పుట్టి పెరిగిన చిత్తూరు జిల్లా సామాజిక మూలాలను అక్షర రూపంలో నిక్షిప్తం చేసిన గొప్ప రచయితని, మాటలకంటే రాతలే గొప్పవని అనుభవాలను కథల రూపంలో సాహితీ లోకానికి అందిస్తున్న రచయితలు అభినందనీయులన్నారు. ప్రాచ్య పరిశోధనా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్సీ కృష్ణస్వామి రాజు ఇప్పటివరకు 450 కథలను రాశారన్నారు. అనంతరం జక్కనదొన కథాసంపుటిని ముఖ్యఅతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుస్తక రచయితతోపాటు వీసీ సీ హెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, చెన్నై ప్రొఫెసర్ ఎలిజబెత్ జయకుమారి, గరికపాటి రమేష్‌బాబు, నెమిలేటి కిట్టన్న, సాకం నాగరాజు, సత్యనారాయణ, మల్లేశ్వరరావు, గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి షణ్ముగం, రచయితలు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ప్రహరీల నిర్మాణమేనాటికో..?

- వరదయ్యపాళెం పీహెచ్‌సీ, మేజర్ పంచాయతీ కార్యాలయాలకు కరువైన భద్రత

వరదయ్యపాళెం: గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీ గోడలు నేలకూలాయి. దీంతో ఆయా కార్యాలయాలకు రాత్రివేళల్లో భద్రత కరువవుతోంది. ఆ ప్రాంతంలో నూతన ప్రహరీగోడల నిర్మాణానికి పూనుకోకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వరదయ్యపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ గోడపై భారీ వర్షాలకు చెట్లు కూలి రెండు చోట్ల 25 మీటర్ల వరకు గోడ కూలింది. దీంతో కూలిన ప్రాంతం నుంచి పగటిపూట పశువులు లోనికి ప్రవేశిస్తున్నాయి. అలాగే రాత్రివేళల్లో మందుబాబులు, ఆకతాయిల బెడద అధికమవుతోంది. మద్యంబాబులు ఏకంగా ఆస్పత్రి పనివేళల తర్వాత మద్యం సేవించడం, ఇతర కార్యకలాపాలకు పాల్పడూ అపవిత్రతకు ఒడిగడుతున్నారు. మొత్తంగా భద్రత పూర్తిగా కరువైనట్లు ఆస్పత్రి సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

#### మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఇదే పరిస్థితి

అలాగే గత ఏడాది కురిసిన వర్షాలకు వరదయ్యపాళెం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద 30 మీటర్ల మేరకు ప్రహరీ గోడ కూలింది. చెత్త సేకరణకు వినియోగించే వాహనాలను రాత్రివేళ కార్యాలయ ప్రాంగణంలో అక్కడే ఉంచుతారు. అయితే వాటి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. కార్యాలయానికి రాత్రివేళల్లో ముందు భాగంలో గేటుకు తాళం వేసినప్పటికీ ప్రహరీ గోడ కూలిన కారణంగా వెనుక నుంచి లోనికి ప్రవేశించడానికి ఆస్కారం కలిగింది. దీంతో చెత్త సేకరణ బండ్ల నుంచి ఏ పరికరాలు ఊడదీసికెళ్లినా దిక్కులేని పరిస్థితి. ఇలా రెండు కార్యాలయాలకు భద్రత కరువైంది. దీనిపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.



వరదయ్యపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వర్షాలకు కూలిన ప్రహరీ

#### ప్రభుత్వానికి నివేదించాం

వర్షాల కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ రెండుచోట్ల ప్రహరీ గోడ కూలింది. ఈ ప్రాంతంలో నూతన ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రభుత్వానికి ఆ సందర్భంలోనే నివేదించాం. అయితే ఇప్పటి వరకు నిర్మాణం జరగలేదు. పేద ప్రజలకు వైద్యం చేపట్టే ఆస్పత్రిలో అనేక విలువైన సామగ్రి ఉంది. వీటికి భద్రత తప్పనిసరి. ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మించాల్సి ఉంది. –ఉదయ్‌కుమార్, వైద్యాధికారి, వరదయ్యపాళెం పీహెచ్‌సీ

#### నిర్మిస్తాం

పంచాయతీ కార్యాలయానికి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కొంతమేరకు పడిపోయింది. ఆ ప్రాంతంలో నూతన ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఇటీవల జరిగిన పంచాయతీ అభివృద్ధి సమావేశంలో ప్రస్తావించాం. పాలక వర్గం కూడా ప్రహరీ నిర్మాణానికి సానుకూలంగా స్పందించింది. త్వరలో నిర్మాణానికి పూనుకుంటాం. –బసిరెడ్డి, పంచాయతీ ఈఓ, వరదయ్యపాళెం మేజర్ పంచాయతీ

# 10 గ్రామాలకు తాగునీటి బోర్లు

- జెడ్పీ నిధులు రూ.15లక్షలు మంజూరు

వరదయ్యపాళెం: మండలంలో కొంతకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందిపడుతున్న 10 గ్రామాలకు రూ. 15లక్షల జెడ్పీ నిధులతో బోర్లు మంజూరు చేసినట్లు జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. మంజూరైన పనులకు సంబంధించి వివరాలను వెల్లడించారు. సంబంధిత పనులు కూడా త్వరితగతిన పూర్తయ్యే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ దిశగా పలు గ్రామాల్లో ఇప్పటికే బోర్లు కూడా డ్రిల్ చేస్తున్నట్లు చెప్పారు.



యానాదివెట్టులో రిగ్ బోరు వేస్తున్న బోరు బండి

#### మండలంలో జెడ్పీ నిధుల ద్వారా మంజూరైన పనులు

| బోర్లు మంజూరైన గ్రామాలు | మంజూరైన నిధులు (లక్షల్లో) |
|---|---|
| కురింజల్లం | 1.80 |
| వరదయ్యపాళెం అరుంధతివాడ | 1.30 |
| వరదయ్యపాళెం అరుంధతివాడ శ్మశానవాటిక | 1.30 |
| పద్మావతిపురం | 1.80 |
| ఇందిరానగర్ శ్మశానవాటిక | 1.10 |
| నెల్లటూరు | 1.30 |
| మోపూరుపల్లె | 2.00 |
| కళత్తూరు గిరిజనకాలనీ | 1.30 |
| అయ్యవారిపాళెం | 1.20 |
| యానాదివెట్టు | 1.90 |
| మొత్తం | 15.00 |

కామాక్షిదేవి అలంకారంలో పొన్నాలమ్మ, కుష్మాండ అలంకారంలో బొమ్మలకొలువులోని జ్ఞానప్రసూనంబ, కామాక్షిదేవిగా కనకాచలం కనకదుర్గమ్మ, ప్రత్యేక అలంకారంలో ముత్యాలమ్మ, ఆత్మార్పణ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిగా బజారువీధి కన్యకాపరమేశ్వరి, రేణిగుంట: గంగమ్మ ఆలయంలో చందన అభిషేక పూజలు, స్వామివారు ప్రత్యక్షం అలంకారంలో జానప్రసనాంబ

# శరణు మాతా..శరణు

శ్రీకాళహస్తి: శరణు మాతా.. శరణు..! అంటూ భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు ఆలయాలలో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞానప్రసూనాంబిక ఉత్సవమూర్తిని రంగులగోపురం వరకు ఊరేగించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారు కుష్మాండదేవిగా, కనకదుర్గమ్మ అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి ఉత్సవమూర్తిని అగ్నిగుండం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిగా అలంకరించారు. బీపీ అగ్రహారం గంగమ్మ అన్నపూర్ణదేవిగా, భాస్కరపేటలోని చాముండేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో ముత్యాలమ్మ మహాలక్ష్మిగా భక్తులను కటాక్షించారు. ఇక కనకాచలం కింద బియ్యపు కృష్ణారెడ్డి మండపం వద్ద ఏర్పాటు చేసి కనకదుర్గమ్మను మహాలక్ష్మిగా అలంకరించారు. ఆయా ఆలయాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

#### చందన అలంకరణలో గంగమ్మ

రేణిగుంట: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఆదివారం రేణిగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మూల విరాట్‌కు విశేష అభిషేక పూజలు చేశారు. చందన అభిషేకం చేసి అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కొందరు నేతి దీపాలను వెలిగించారు.

#### గాయత్రీదేవిగా రాజరాజేశ్వరీదేవి

ఏర్పేడు: మండలంలోని మర్రిమంద మాతాశ్రీ ఆశ్రమంలో శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం రాజరాజేశ్వరీదేవి గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చిందేపల్లి పార్వతీదేవి, ఎండీపుత్తూరు యల్లమ్మదేవి, పాపానాయుడుపేట భద్రకాళీదేవి, కోబాకలో పోలినాంచారమ్మ, గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని ఆనందవల్లీదేవి గాయత్రీ దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



నాగలాపురం: పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో..

#### లలితా త్రిపుర సుందరిగా...

సత్యవేడు: శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం లలితాదేవి భక్తులకు లలితా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని పసుపు కొమ్ములతో పూజారులు అలంకరించారు. భక్తులు సాయంత్రం అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

#### అన్నపూర్ణగా అవనాక్షమ్మ

నారాయణవనం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం సాయంత్రం సముదాయంలోని టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు ఉయ్యాల సేవలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సర్కారు అభిషేకాన్ని నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఆలయ అధికారి నాగరాజు, అర్జితం అధికారి భరత్ తదితరులు పర్యవేక్షించారు. అలాగే, ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన కైలాసనాథకోనలోని కామాక్షాంబిక సమేత కైలాసనాథస్వామి ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరిగా, స్థానిక ధర్మరాజుల ఆలయంలో ద్రౌపదీదేవి కరుమారిగా దర్శనమిచ్చారు.

#### అన్నపూర్ణాదేవిగా చెంగాళ పరమేశ్వరిదేవి


వరదయ్యపాళెం: స్థానిక శ్రీ చెంగాళ పరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో, అంబూరులోని కామాక్షిదేవి లలితా త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్దఎత్తున పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించారు.



కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ బహదూరుపేట కన్యకాపరమేశ్వరి

#### అన్నపూర్ణగా మరకదాంబిక

నాగలాపురం: మండలంలో సురుటుపల్లెలోని శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పళ్లికొండేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం అమ్మవారు మరకదాంబికగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్, సతీశ్ శర్మ, మరకదాంబికి అమ్మవారికి యాగశాల మండపంలో కలశపూజ, వేదపారాయణం, కుంకుమార్చన చేశారు. సాయంతం ప్రదోష మండపంలో ఉయ్యాలసేవలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సత్యవేడుకు చెందిన పరమశివం, తిరునీలకంఠం కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లత, సిబ్బంది పరంధామరెడ్డి, శరవణ, భక్తులకు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఏర్పేడు: మర్రిమంద మాతాశ్రీ ఆశ్రమంలో.., ఏర్పేడు: చిందేపల్లెలో.., సత్యవేడులో.., వరదయ్యపాళెంలో చెంగాళపరమేశ్వరిదేవి, వరదయ్యపాళెం: అంబూరులో.., నారాయణవనంలో.., నారాయణవనం: కైలాసనాథకోనలో..